


ఆదివారం 25 జనవరి 2026 పేజీలు : 10

### కేటీఆర్‌ను నేరస్తుడిగా పరిగణించలేదు:

# మంత్రి జూపల్లి

- ఫోన్ ట్యాపింగ్ దోషులను వదిలే ప్రసక్తే లేదన్న జూపల్లి
- చట్టబద్ధంగానే విచారణ జరుగుతోందని వ్యాఖ్య
- చట్ట ప్రకారం నోటీసులు ఇచ్చి విచారణ చేయడం కొత్తేమీ కాదన్న జూపల్లి

2



ఫోన్ ట్యాపింగ్ కేసులో దోషులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలి పెట్టబోమని తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, ఎక్సైజ్ శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. ఈ వ్యవహారాన్ని రాజకీయ కక్షగా చిత్రీకరించడం పూర్తిగా తప్పని, ఫోన్ ట్యాపింగ్ అనేది అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు. సచివాలయంలో మీడియాతో మాట్లాడిన మంత్రి జూపల్లి ఈ కేసులో ప్రజాస్వామ్య పద్ధతిలో, నిష్పక్షపాతంగా దర్యాప్తు జరుగుతోందని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌లో పాత్రధారులు ఎవరు? దీని వెనుక సూత్రధారులు ఎవరు? అన్నది ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల పన్నుల డబ్బుతో నడిచే విజిలెన్స్, భద్రతా వ్యవస్థలను దుర్వినియోగం చేయడం దిగజారుడుతనమేనని వ్యాఖ్యానించారు. గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన చర్యలను చూస్తూ ఊరుకోవాలా? దర్యాప్తే చేయకూడదా? అని ఆయన ప్రశ్నించారు.

# రంగనాథుడి కళ్యాణోత్సవంలో

# మంత్రి దామోదర

**అందోలు, జనవరి24, (ప్రజాజ్యోతి):**

అందోలులోని ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్య క్షేత్రంలో శనివారం జరిగిన భూనీళా సమేత శ్రీ గోదా రంగనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకకు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సామాన్య భక్తులతో కలసి కళ్యాణోత్సవాన్ని తిలకించారు. అనంతరం శ్రీ రంగనాథ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలను మంత్రి దామోదర రాజనర్సింహ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రికి వేద పండితులు ఆశీర్వచనాలతో తీర్థప్రసాదాలు అందజేశారు.

2



# సింగరేణి పై విషపురాతలు.. ఎవరి కోసం: భట్టి విక్రమార్క

- ఎవరికి లబ్ధి చేకూర్చడానికో ప్రజలకు తెలియాలన్న ఉప ముఖ్యమంత్రి
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటనను స్వాగతిస్తున్నట్లు వెల్లడి
- రాబందుల నుంచి సింగరేణి ఆస్తులను కాపాడతానని ప్రకటన

సింగరేణి ఆస్తులను కొంతమందికి కట్టబెట్టే ప్లాన్‌తో, కార్మికుల ఆత్మస్థైర్యం దెబ్బతినేలా విషపు రాతలు రాస్తున్నారంటూ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషపు రాతల వల్ల రాష్ట్రానికి, సింగరేణికి నష్టం వాటిల్లుతోందని ఆరోపించారు. ఈ మేరకు ఈరోజు ఉదయం ప్రజాభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడారు. సింగరేణిపై అసత్య ప్రచారాల వెనక కుట్ర దాగి ఉందని, సింగరేణి ఆస్తులు కాజేసే ప్లాన్ ఉందని ఆరోపించారు.టెండర్ల పై అపోహలు సృష్టించేందుకు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఎవరి ప్రయోజనాల కోసం తప్పుడు రాతలు రాస్తున్నారో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. రాబందుల నుంచి సింగరేణి ఆస్తులను కాపాడతానని ఆయన చెప్పారు. నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల వ్యవహారంపై బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే హరీశ్ రావు లేఖ రాయడాన్ని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విచారణ జరిపిస్తానని ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. సింగరేణిపై కిషన్ రెడ్డి పరిశీలిస్తేనే నిజాలు బయటపడతాయని చెప్పారు.




2

## సింగరేణి పై విషపురాతలు.. ఎవరి కోసం: భట్టి విక్రమార్క

మొదటి పేజీ తరువాయి

కోల్ ఇండియా టెండర్ డాక్యుమెంట్ ను కేంద్ర ప్రభుత్వం 2018లో తయారు చేసిందని, అప్పుడే సైట్ విజిట్ తప్పనిసరి అనే నిబంధన పెట్టిందని భట్టి విక్రమార్క చెప్పారు. 2021లో కేంద్ర గనుల శాఖ కూడా సైట్ విజిట్ తప్పనిసరి అని చెప్పిందన్నారు. అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం లేదని, బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉందని ఆయన గుర్తుచేశారు. గత డాక్యుమెంట్లలోని నిబంధనల ఆధారంగానే ఇటీవల సింగరేణి టెండర్లు పిలిచిందని చెప్పారు. అయితే, మేమే ఈ నిబంధన పెట్టినట్లు పత్రికలు, నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. సోషల్ మీడియాలో కూడా ఇష్టానుసారం ప్రచారం చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రంగనాధుడి కళ్యాణోత్సవంలో మంత్రి దామోదర

మొదటి పేజీ తరువాయి



**ఆలయ ఆవరణలో కోనేరు నిర్మాణం**

రంగనాథ స్వామి ఆలయ ఆవరణలో కోనేరు నిర్మాణానికి సహకరించాలని స్వామి వారి కళ్యాణం సందర్భంగా మంత్రి దామోదరకు ఆలయ అభివృద్ధి కమిటీ నివేదించింది. వెంటనే స్పందించిన మంత్రి రేపటి నుండే పనులు మొదలు పెట్టాలని అందుకు అవసరమైన నిధులను తక్షణమే మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మహిళా భక్తులతో పాటు మార్క్ ఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, సురేందర్ గౌడ్, చిట్టిబాబు, శంకర్, కృష్ణా రెడ్డి, రామకృష్ణ, ప్రవీణ్, మున్నూరు కిషన్, ప్రదీప్‌గౌడ్ లు పాల్గొన్నారు.

# కేటీఆర్‌ను నేరస్తుడిగా పరిగణించలేదు: మంత్రి జూపల్లి

మొదటి పేజీ తరువాయి

ఈ కేసులో ఎవరినీ లక్ష్యంగా చేసుకుని చర్యలు తీసుకోవడంలేదని, పూర్తిగా చట్టబద్ధంగానే విచారణ సాగుతోందని మంత్రి స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ జరుగుతుందని అప్పట్లోనే వి.ప్రకాశ్ అనే వ్యక్తి చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా తన ఫోన్ ట్యాప్ అయినట్టు గతంలో వెల్లడించిన విషయాన్ని ప్రస్తావించారు. ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి కూడా ఇదే విషయం చెప్పారని అన్నారు. మాజీ గవర్నర్ తమిళసై సౌందరరాజన్ ఫోన్ కూడా ట్యాపింగ్‌కు గురైందన్న ఆరోపణలు అప్పట్లో వచ్చాయని చెప్పారు. మాజీ మంత్రి కేటీఆర్ సహా మరికొందరు కూడా తమ ఫోన్లు ట్యాప్ అయి ఉండొచ్చని అంగీకరించారని జూపల్లి తెలిపారు. కేటీఆర్‌కు కేవలం 160 సీఆర్పీసీ కింద మాత్రమే నోటీసులు ఇచ్చారని, ఆయనను నేరస్తుడిగా పరిగణించలేదని మంత్రి స్పష్టం చేశారు. సాక్షిగా సమాచారం కోసం మాత్రమే విచారణకు పిలిచామని చెప్పారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించిన కోదండరామ్‌ను కూడా గతంలో అక్రమంగా అరెస్ట్ చేసిన ఉదంతాన్ని గుర్తు చేస్తూ... చట్ట ప్రకారం నోటీసులు ఇచ్చి విచారణ చేయడం కొత్త విషయం కాదన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావుపై కూడా మంత్రి ప్రశ్నలు సంధించారు. కీలక సమయంలో ఆయన అమెరికాకు ఎందుకు వెళ్లారని నిలదీశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రభాకర్ రావు తిరిగి భారత్‌కు వచ్చారని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల్లో మార్పులకు అనేక కారణాలున్నాయని, వాటిపై కూడా సమగ్రంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు.

# సింగరేణి రికార్డులను వెంటనే సీజ్ చేయాలి: బండి సంజయ్

- గతంలో సింగరేణిని కేసీఆర్ కుటుంబం దోచుకుందన్న బండి సంజయ్
- ఇప్పుడు కాంగ్రెస్ మంత్రులు అదే పనిలో ఉన్నారని ఆరోపణ
- రెండు పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని వ్యాఖ్య



కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. రెండు పార్టీలూ కలిసి సింగరేణిని దోచుకుంటున్నాయని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గతంలో కేసీఆర్ కుటుంబమే సింగరేణిని దోచుకుందని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో మంత్రులు, దళారులు అదే పనిలో ఉన్నారని ఆరోపించారు. అందుకే ఒకరి అవినీతిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అవినీతిపై బీఆర్ఎస్ లేఖ రాస్తే... బీఆర్ఎస్ అవినీతిపై విచారణ జరుపుదామా అని మంత్రి భట్టి విక్రమార్క వ్యాఖ్యానిస్తున్నారని... ఇదంతా చూస్తే రెండు పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని అర్థమవుతోందని బండి సంజయ్ అన్నారు. సింగరేణిలో 2014నుంచి ఇప్పటి వరకు జరిగిన గనుల కేటాయింపులు,దోపిడీపై పూర్తిస్థాయి విచారణ జరిపి శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో దోపిడీ పై ప్రశ్నిస్తే గుజరాత్‌ను ఎందుకు లాగుతున్నారని ప్రశ్నించారు. తెలంగాణ సాధన కోసం సింగరేణి కార్మికులు పోరాటాలు చేస్తే ఉమ్మడి రాష్ట్రంతో పోలిస్తే ఇప్పుడు మరింత ఎక్కువగా గనుల దోపిడీ జరుగుతోందని ఆరోపించారు. ఆరోపణలు, ప్రత్యారోపణలతో కాలయాపన చేయకుండా సింగరేణికి సంబంధించిన అన్ని రికార్డులను వెంటనే సీజ్ చేయాలని కోరారు. ఆలస్యం జరిగితే అవి తారుమారు చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే సింగరేణికి చెల్లించాల్సిన రూ.42 వేల కోట్లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పాలనలో సింగరేణిని అప్పులపాలు చేసి, దోచుకున్న డబ్బుతోనే బీఆర్ఎస్ పార్టీని నడిపించారని బండి సంజయ్ ఆరోపించారు. ఎన్నికలకు ముందు సింగరేణిని లాభాల్లోకి తీసుకొస్తామంటూ హామీలు ఇచ్చి,అధికారంలోకి వచ్చాక ఆ నిధులను మళ్లించడం పరిపాటిగా మారిందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ తోడు దొంగలేనని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక మేయర్, ఛైర్మన్ స్థానాలను గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై కూడా బండి సంజయ్ తీవ్ర విమర్శలు చేశారు.

# మున్సిపల్ ఎన్నికలు.. ఇన్‌ఛార్జ్‌లను నియమించిన కేటీఆర్

- కార్పొరేషన్లు, మున్సిపాలిటీల వారీగా సమన్వయకర్తల జాబితా విడుదల
- మున్సిపాలిటీ, కార్పొరేషన్ బాధ్యతలు సీనియర్ నాయకుడికి అప్పగింత
- అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో ఇన్‌ఛార్జ్‌లది కీలక పాత్ర అన్న కేటీఆర్



తెలంగాణలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల కోసం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌లను నియమించింది. ఈ మేరకు కార్పొరేషన్లు, మున్సిపాలిటీల వారీగా సమన్వయకర్తల జాబితాను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మున్సిపాలిటీ, కార్పొరేషన్ బాధ్యతలను ఒక సీనియర్ నాయకుడికి అప్పగించారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుంచి ముగిసే వరకు వీరు నిరంతరం స్థానిక నాయకత్వానికి, కేడర్‌కు అందుబాటులో ఉంటారని కేటీఆర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను సమన్వయం చేయడం, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఎన్నికల వ్యూహాలను రూపొందించడం ఇన్‌ఛార్జ్‌ల బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో ఇన్‌ఛార్జ్‌లది కీలక పాత్ర అని ఆయన తెలిపారు. స్థానిక నాయకత్వంతో చర్చించి, అందరినీ సమన్వయపరిచి గెలుపు గుర్రాలకు సంబంధించిన నివేదికను పార్టీ అధిష్ఠానానికి వారు సమర్పిస్తారని అన్నారు. పార్టీ ప్రచార కార్యక్రమాలను ఇన్‌ఛార్జ్‌లు ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకువెళ్లాలని సూచించారు. ఎన్నికల సరళి, క్షేత్రస్థాయి పరిశీలన, కార్పొరేషన్, మున్సిపాలిటీలలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పార్టీ కేంద్ర కార్యాలయానికి నివేదించేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# నిరుపేద కుటుంబానికి అండగా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్

**- దహన సంస్కారాలకు ఆర్థిక సాయం**

**తూప్రాన్ ప్రజాజ్యోతి జనవరి 24**

మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయపేట గ్రామానికి చెందిన పారిశుద్ధ కార్మికుడు బాల్ నర్సయ్య తల్లి ఎర్ర సాలెవ్వ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ దంపతులు బాధిత కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మానవతా దృక్పథంతో స్పందించిన వారు దహన క్రియలకు అవసరమైన ఖర్చుల నిమిత్తం రూ.5,000/- నగదు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. యువనేతగా, మానవత్వానికి ప్రతీకగా నిలుస్తున్న స్వర్ణలత భాగ్యరాజ్ చేగుంట మండలం వ్యాప్తంగా ప్రజల ఆదరణ పొందుతూ



యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ బిట్ల మహేష్, మాజీ వార్డు మెంబర్ జంగంపల్లి కుమార్, ఆకుల స్వామి, ఎర్రదుర్గపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాబాటలో సమస్య పరిష్కారం.. రాంచంద్రపూర్‘కు రెండు ట్రాన్స్‌ఫార్మర్లు

**- సంతోషం వ్యక్తం చేసిన సర్పంచ్, గ్రామస్తులు**

**నర్సాపూర్, జనవరి 24 (ప్రజాజ్యోతి)**

గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సాగుతున్న ‘ప్రజాబాట‘ కార్యక్రమంలో రాంచంద్రపూర్ గ్రామ విద్యుత్ కష్టాలకు తెరపడింది. శనివారం గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొని, గ్రామస్తుల విన్నపం మేరకు తక్షణమే స్పందించారు.

**అదనపు సామర్థ్యంతో ఊరట**

గ్రామంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం, లో-వోల్టేజ్ సమస్యలను గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన విద్యుత్ శాఖ డి.ఇ రామేశ్వర స్వామి, ఏ.డి రమణా రెడ్డి, మరియు ఏ.ఈ రమణ మూర్తి గ్రామానికి రెండు కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను మంజూరు చేశారు. ప్రస్తుతం ఉన్న 15 కేవీ స్థానంలో 25 కేవీ సామర్థ్యం గల రెండు ట్రాన్స్‌ఫార్మర్లను కేటాయించారు. రెండు రోజులలోగా లైన్మెన్ వేణుగోపాల్ పర్యవేక్షణలో



పనులను వేగవంతం చేస్తామని అధికారులు తెలిపారు. ఏళ్ల తరబడి వేధిస్తున్న విద్యుత్ సమస్యను ప్రజాబాట వేదికగా వెంటనే పరిష్కరించడం పట్ల గ్రామ ‘సర్పంచ్ తలారి గీత నరేందర్’ మరియు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. స్పందించిన అధికారులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైభవంగా భరతముని ఆరాధనోత్సవాలు





**- ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు**
**- వైభవంగా నాట్యసంగీత వేడుకలు**
**- భక్తి భావంతో కళా ప్రదర్శనలు**
**- ఆధ్యాత్మిక వాతావరణంలో కార్యక్రమం**

**జహీరాబాద్, జనవరి 24( ప్రజా జ్యోతి న్యూస్ )**

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో భారతీయ సాంస్కృతిక నాట్యశాస్త్ర పితామహుడు భరతముని ఆరాధనోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన స్వర మహతి కళా పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు భక్తులు, కళాభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆశ్రమ పీఠాధి పతులు అవధూతగిరి, సిద్ధేశ్వరానందగిరి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. హైదరాబాద్ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చిన్నారులు, కళాకారులు భరతమునిని స్మరించుకుంటూ భారతీయ శాస్త్రీయ నృత్య, సంగీత కళలను భక్తి భావంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రదర్శించారు. భరతనాట్యంతో పాటు ఇతర సాంప్రదాయ కళారూపాలను ఆవిష్కరిస్తూ నాట్యశాస్త్రంలోని ఆంగిక, వాచిక, సాత్విక, ఆహార్య అభినయాలను కళాకారులు సుందరంగా ప్రదర్శించారు. చిన్నారులు చేసిన లయాత్మక నృత్యాలు ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశాయి. అన్నమయ్య సంకీర్త నలు, శ్రీ వేంకటేశ్వర స్వామి కీర్తనలు, శాస్త్రీయ సంగీత స్వరాలతో ఆశ్రమ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో ప్రతిధ్వనించింది. ఈ కార్యక్రమంలో ధనశ్రీ మఠాధిపతి వీరేశ్వర శివాచార్య, రాజయోగ ఆశ్రమ పీఠాధిపతి రాజయ్య స్వామి, జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్, గ్రామ సర్పంచ్ రాజు, హాజరై కళాకారులను ఘనంగా సన్మానించారు. ప్రముఖ సంగీత కళాకారులు ఆదిత్య కిరణ్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొని వేడుక లను ఏర్పాట్లు చేశారు.

# ఆపత్కాలంలో ఉన్న వారికి అండగా యం ఎన్ ర్ యువ సేన



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి**

పేదలకు అభాగ్యులకు బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ యంఎన్ర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకులు మూడు చింతల నరేందర్ రెడ్డి మానవత్వాన్ని చాటుకుంటున్నారు. “అన్న అంటే నేనున్నాను” అనే నినాదాన్ని కార్యరూపంలో చూపిస్తూ ఎప్పుడు, ఏ సమయంలోనైనా అవసరంలో ఉన్నవారికి సాయం చేయడంలో ముందుంటున్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని తుల్జాపూరి సచిన్ కుమారుడికి ఇటీవల వేడి నీరు పడటంతో తీవ్రంగా చర్మం కాలి గాయాల పాలయ్యారు, విషయం తెలుసుకున్న నరేందర్ రెడ్డి శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. చిన్నారికి అవసరమైన చికిత్స కోసం తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చి, తక్షణ ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా “ఆపత్కాలంలో ఎవరు ఉన్న యం ఎన్ ర్ యువసేన ఉంటుంది” అని పేర్కొన్నారు. నరేందర్ రెడ్డి సేవాభావానికి స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తులసీ దాస్, ఆకుల ఆంజనేయులు, రవీందర్ రెడ్డి, రాజిరెడ్డి, రాహుల్ యాదవ్, కర్ణాకర్, సంతోష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కుమార్, హరీష్, అజార్, అశోక్, యాదగిరి, సురేష్, దినేష్, రాజేందర్, అనిల్, డిగంబర్, యువరాజ్, శుభమ్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్‌లు పంపిణీ

**- హస్తాల్‌పూర్ గ్రామ సర్పంచ్ నర్సింహారెడ్డి**

**వెల్దుర్తి ప్రజాజ్యోతి జనవరి 24**



వెల్దుర్తి మండలం హస్తాల్‌పూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు క్రీడా యూనిఫామ్‌ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సీతారాం ముఖ్య అతిథిగా పాల్గొని, తన చేతులమీదుగా విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సీతారాం మాట్లాడుతూ, చదువుతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతగానో దోహద పడతాయని తెలిపారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని పేర్కొన్నారు. పాఠశాల స్థాయి నుంచే క్రీడలకు ప్రోత్సాహం అందితే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగగలరని ఆయన అభిప్రాయ పడ్డారు. అనంతరం గ్రామ సర్పంచ్ నరసింహ రెడ్డి మాట్లాడు తూ, గ్రామంలోని విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ ముందుండాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని విద్యా మరియు క్రీడా రంగాలకు ఎప్పటికప్పుడు పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## మహమ్మద్ షరీఫ్ మృతి బాధాకరం

- నివాళులర్పించిన మాజీ డిప్యూటీ స్పీకర్ యం.పద్మాదేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్..



**మెదక్ (ప్రజాజ్యోతి ) జనవరి 24:**

జిల్లా కేంద్రం మెదక్ పట్టణం ఖువ్వతుల్ ఇస్లాం వీధికి చెందిన యండి.షరీఫ్ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం.పద్మాదేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ శనివారం మెదక్ పట్టణంలో షరీఫ్ మృతదేహానికి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించాలని ఆ భగవంతుని ప్రార్థించారు. ఈ సందర్భంగా యండి.షరీఫ్ అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమని అన్నారు.వీరి వెంట మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, నాయకులు షాకీర్,మాయ శ్రీనివాస్, ఎంబిపూర్ మహేష్ తదితరులు ఉన్నారు.

## ఉదారత చాటుకున్న బిఆర్ఎస్ యువ నాయకుడు నామ రవి కిరణ్



**జహీరాబాద్, జనవరి 24( ప్రజా జ్యోతి న్యూస్ )**

పట్టణంలోని 27వ వార్డ్ సుభాష్ గంజ్ స్టేడియం వెనుకాల గల ప్రాంతంలో మంచినీటి సమస్య ఉందని రానున్న వేసవికాలం దృష్ట్యా నీటి ఎద్దడి రాకుండా ఒక మంచి నీటి బోరును వేయించాలని స్థానిక ప్రజలు బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నామ రవి కిరణ్ ని కోరగా వెంటనే స్పందించిన నామ రవి కిరణ్ తన స్వంత డబ్బులతో వారు కోరిన ప్రాంతంలో కొత్త బోరును వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ యాకూబ్, మైనార్టీ అధ్యక్షుడు గోరిమియా సికిందర్, నాయకులు నసీర్, నరేష్ రెడ్డి, నవాబ్ వార్డు ప్రజలు పాల్గొన్నారు. తాము అడిగిన వెంటనే తమ సమస్యను తీర్చినందుకు స్థానికులు నామ రవి కిరణ్ కి ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎర్ర బస్సు కోసం గ్రామం ఎదిరి ఎదురుచూపు

- అభివృద్ధికి నిదులిచ్చి ఆదుకోండి
- ఎంపీ ఎమ్మెల్యేలకు బి నగేష్ విజ్ఞప్తి









**నారాయణఖేడ్ జనవరి 24( ప్రజా జ్యోతి )**

సంగారెడ్డి జిల్లా మనూర్ మండలంలోని మాయి కోడ్ గ్రామ తాండ బి ఎన్ ఎస్ బంజారా వారియర్స్ క్రికెట్ టీంకు మాయి కోడ్ గ్రామశీ మాజీ సర్పంచ్ బీరందర్ రేవప్ప తనయుడు బీరందర్ నాగేష్ తాండ యువకులకు క్రికెట్ కిట్టు, టి షర్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్ర బస్సు రాక కోసం మాయకోడ్ గ్రామం ఎదురుచూస్తుందని, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ సంజీవరెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ ల నిధులు మా గ్రామ అభివృద్ధికి ఎంతో అవసరమన్నారు. మనూర్ మండలానికి కూత వేటు దూరంలో ఉన్న అభివృద్ధి లో వెనుకబడిందన్నారు. మీ నిధులు అధికంగా మంజూరు చేస్తే,నీటి నీలువకోసం కుంటలు, మత్తడి నింపి, రైతుల పంటలకు సాగునీరు కోసం కృషి,, విద్యార్థులకు కంప్యూటర్ విద్య, గ్రంథాలయం, పార్కు అభివృద్ధి, ప్రతి కాలనిలో సీసీ రోడ్డు, మురికి కాలువలు, యువజన సంఘాల భవనాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు, ఫంక్షన్ హాల్,రైతుల చేను బాట (రోడ్డు)రైతులు పంటను నిల్వ చేసే భవనము మీ నిధులతో మా గ్రామం అభివృద్ధి చెందుతుందని, తదితర సమస్యలు పరిష్కారం అవుతాయాని తెలిపారు. ఎంపీ ఎమ్మెల్యే ఆశీస్సులతో సేవా కార్యక్రమాలు బి ఎన్ ఎస్ బంజారా వారియర్స్ క్రికెట్ టీం కు కిట్లు పంపిణీ కాంగ్రెస్ నాయకులు బి నగేష్ నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ ఆశీస్సులతో సేవా కార్యక్రమాలు, యువకులకు క్రికెట్ కిట్టు పంపిణీ చేస్తున్నానని తెలిపారు. పేదరిక నిర్మూలన కోసం, నారాయణఖేడ్ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరంగా కృషి చేస్తున్న వాళ్ల సేవలు మర్చిపోలేనివని తెలిపారు. గ్రామ లో కాంగ్రెస్ ప్రభుత్వం లో మాజీ ప్రధాన మంత్రి ఇందిరమ్మ హయశీలో 20 సూత్రాల ప్రణాళికతో నీరుపేదలకు ప్రభుత్వ భూములు, ఇండ్ల స్థలాలు, ఇండ్లు పంపిన చేసిన ఘనత కీర్తిశేషులు మాజీ ఎమ్మెల్యే కిష్టారెడ్డి, ఎంపీ సురేష్ షేట్కార్ కు దక్కుతుందన్నారు.ఇప్పటికే ఎమ్మెల్యే, ఎంపీ ల దృష్టికి తాండ రోడ్డు, మాయి కోడ్ రోడ్డు గ్రామం లోని ప్రధాన మై న సమస్యలు దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తానని తెలిపారు. మయి కోడ్ తాండ యువకులు క్రీడల్లో నైపుణ్యం పెంచుకోవడానికి క్రికెట్ కిట్టు ఇవ్వాలని కోరగా వెంటనే ఇప్పియడం జరిగిందన్నారు. యువకులు క్రీడల్లోనే కాకుండా, విద్యలో, అన్ని రంగాల లో ఎదగడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ ముందుంటుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎప్పుడు ముందుంటుందని ప్రజల క్షేమం కోసమే ఆలోచిస్తుందన్నారు. దేశంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం మాయంలో ఎన్నో సంక్షేమ పథకాలు ఇచ్చి పేదరిక నిర్మూలన కోసం కృషిచేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్సేనని తెలిపారు. గ్రామ సమస్యలు పరిష్కరించ డానికి ఎంపీ ఎమ్మెల్యే ఎంతో ఉల్లాసంగా ఉన్నారని తెలిపారు. గ్రామ సమస్యలు వాళ్ల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవడానికి మనమందరం సిద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మయి కోడ్ తాండ యువకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రాజ్యాంగం పట్ల అందరికీ అవగాహన ఉండాలి





- విద్యార్థులు నిరంతరం పోటీలు పరీక్షల్లో ముందుండాలి
- నిరంతరం కాంపిటీషన్స్ లో పాల్గొనడం ద్వారా ప్రతిభ వెలికి వస్తుంది
- శ్రామిక సంక్షేమ కేంద్రం(ఎస్ ఎస్ కె) ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పోటీలు

**జహీరాబాద్, జనవరి 24( ప్రజా జ్యోతి న్యూస్ )**

విద్యార్థిని విద్యార్థులు ఎప్పుడు తమ ప్రతిభను చాటేందుకు పోటీలలో పాల్గొనేందు కు ఉత్సాహం చూపాలని అలా చేయడం ద్వారా తమ ప్రతిభ బయటకు వస్తుందని ప్రతిభ ఇతరులకు తెలుస్తుందని దీంతో విద్యార్థినీ విద్యార్థులకు కూడా కాన్ఫిడెన్స్ వస్తుందని, అలాగే రాజ్యాంగం పట్ల అందరికీ అవగాహన కలిగి ఉండాలని శ్రామిక సంక్షేమ కేంద్రం(ఎస్ ఎస్ కె) కన్వీనర్ సాయి కిరణ్ గౌడ్, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ సంతోష్ అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు శ్రామిక సంక్షేమ కేంద్రం (ఎస్ ఎస్ కె) మహేంద్ర దత్తగిరి కాలనీ క్లస్టర్ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సాయి కిరణ్ గౌడ్, సాఫ్ట్వేర్ ఇంజనీర్ సంతోష్ మాట్లాడుతూ రాజ్యాంగం పట్ల, పోటీ పరీక్షల పట్ల అవగాహన కలిగేందుకు అవగాహన కల్పించేందుకు శ్రామిక సంక్షేమ కేంద్రం కృషి చేస్తుందని భవిష్యత్తు లోనూ ఇంకా అనేక రకాల బహుముఖ కార్యక్రమాలు నిర్వ హించటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు ప్రేమ్ చందర్, అశోక్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, బాధ్యులు భార్గవ్, మహేశ్వర్, ఇతరులు పులిందర్, శ్రీకాంత్ తదితరులు, విద్యార్థులు, టీచర్స్ పాల్గొన్నారు.

# హక్కుల పై అవగాహనతోనే ఉన్నత శిఖరాలకు

**నర్సాపూర్, జనవరి 24 (ప్రజాజ్యోతి)**






భారత రాజ్యాంగం కల్పించిన హక్కులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండి, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ప్రభుత్వ సహాయ న్యాయవాది ఏజీపీ శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించు కొని న్యాయమూర్తి హేమలత ఆదేశాల మేరకు మండల పరిధిలోని నారాయణపూర్ గిరిజన సంక్షేమ బాలికల గురుకులంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు శ్రీధర్ రెడ్డితో పాటు లీగల్ సర్వీస్ న్యాయవాది స్వరూప రాణి, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్ మధు శర్మ హాజరయ్యి మాట్లాడారు. సమాజంలో ఇంకా వేధిస్తున్న బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలన్నారు. చిన్న వయసు లో వివాహాలు చేయడం వల్ల చట్టపరమైన చిక్కులతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తు తాయని పేర్కొన్నారు.

**వ్యసనాలకు దూరంగా.. విద్యకు దగ్గరగా**

నేటి యువత మాదకద్రవ్యాలు, చెడు వ్యసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని, "సెల్‌ఫోన్, ఇంటర్నెట్‌ను కేవలం విజ్ఞాన సముపార్జనకే ఉపయోగించాలని స్పష్టంగా చెప్పారు. అలాగే లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం ప్రాణాంతక మని, రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని కోరారు. గురుకుల ప్రిన్సిపల్ లక్ష్మీదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో న్యాయవాది సాయిరాం, అధ్యాపకులు, లీగల్ సర్వీస్ సిబ్బంది అరుణ, శ్రీనివాస్ మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో కొంతాన్‌పల్లి పంచాయతీ అభివృద్ధి

– సర్పంచ్ చింతల విజయ వెంకటరామిరెడ్డి

**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 24:**



గ్రామస్తుల సమిష్టి భాగస్వామ్యంతో కొంతాన్‌పల్లి గ్రామపంచాయతీని జిల్లాలోనే ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కలిసికట్టుగా శ్రమిద్దామని సర్పంచ్ చింతల విజయ వెంకటరామిరెడ్డి అన్నారు. శనివారం కొంతాన్‌పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. ఆయనతో పాటు ఉప సర్పంచ్ బొల్లారం కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, గ్రామపంచాయతీ పరిధిలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా గ్రామస్తుల సహకారంతో పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా మంచినీటి సమస్య, విద్యుత్ సమస్య, రహదారుల సమస్యలు రాకుండా అధికారుల అండతో సమన్వయం గా పాలకవర్గం సభ్యులతో కలిసి పని చేస్తామని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా వివరించడం మనందరి బాధ్యత అని అన్నారు. గ్రామస్తులు తమ సమస్యలను ప్రతిరోజూ అందుబాటులో ఉండే గ్రామ కార్యదర్శికి తెలియజేస్తే తప్పకుండా పరిష్కారం చేస్తామని సర్పంచ్ విజయ వెంకటరామిరెడ్డి భరోసా ఇచ్చారు.

## శివ్వంపేటలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా నూతన బోరు ప్రారంభం

**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 24:**



శివ్వంపేట మండల కేంద్రంలో నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా గ్రామపంచాయతీ పాలకవర్గం కీలక చర్యలు చేపట్టింది. మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త, గ్రామ పెద్దల సలహాల మేరకు శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారం కోసం నూతన తాగునీటి బోరు వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్, ఉప సర్పంచ్ ఇసుగారి మల్లేష్ పాల్గొని పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వచ్ఛమైన తాగునీరు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ముయ్యడి ముత్యాలు, ఈసారపు రాజుగౌడ్, పెద్దగోని శ్రీనివాస్ గౌడ్, కోవూరి యాదగిరి, శేరిపల్లి నరేష్, దేవునబోయిన కృష్ణ, కోలా కిషన్, కమలయ్యగారి నర్సింలు, కొడకంచి గణేష్ గౌడ్, రెడ్డిపల్లి అశోక్, పెద్దకోలా విక్రమ్, మాజీ ఉప సర్పంచ్ బాసంపల్లి రామగౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దగల లక్ష్మి నర్సయ్య, మాజీ వార్డు సభ్యులు వంజరి కొండల్, బాసంపల్లి పోచగౌడ్, దాదువయి అశోక్, ముయ్యడి సింహం, కోవూరి వెంకటేష్, పంబాల సంతోష్, జంగం సురేష్‌తో పాటు నాయకులు వరగంటి రమేష్ సేటు, పైసం యాదగిరి, దొడ్ల అశోక్, బిస్కుందు నారాయణ, గొట్టిముక్కుల దర్శన్, దేవునబోయిన వెంకటేష్, కాముని నాగేష్, పుల్లయిగారి నాగరాజు, లస్కరి స్వామి, గౌడిగూడెం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ కోహీర్ మండల కన్వీనర్ గా టి.సురేష్.

**జహీరాబాద్, జనవరి 24( ప్రజా జ్యోతి న్యూస్ )**



సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) కోహీర్ మండల కన్వీనర్‌గా టి సురేష్ ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది. నిన్న సాయంత్రం కోహీర్‌లో జరిగిన సిఐటియు మండల విస్తృత సమావేశంలో సిఐటియు కోహీర్ మండల కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. మండల కన్వీనర్ గా టి.సురేష్ కమిటీ సభ్యులుగా నర్సయ్య నారాయణ మహమ్మద్ అలీ బుజ్జమ్మ బాలమణి నాగమణి ఖలీల్ ఆనంద్ గోపాల్ లక్ష్మీ అరుణ నర్సింలు ఏవన్ అంజయ్య చంద్రయ్య మోహన్ రాములు సురేఖ గోవర్ధన్ మేరమ్మ రుక్మిణి నరేష్ గౌడ్ అనిత ప్రవీణ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్య లపై ఉద్యమాలు చేస్తామని, కార్మికులను ఐక్యం చేస్తామని అన్నారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ & వర్కర్స్ యూనియన్(సిఐటీయూ) మండల కార్య వర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా ఆనంద్, కార్యదర్శి గా నర్సింలు, కోశాధికారిగా ఖలీల్, మరో 12 మంది ఆఫీస్ బేరర్స్, కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

# వారెవ్వా సూపర్ సూపర్

- 40 ఏళ్ల సమస్యకు పరిష్కారం
- గ్రామ పంచాయతీ చొరవతో ప్రమాదకర కరెంట్ వైర్లు తొలగింపు
- కొత్తచెరువు తండా సర్పంచ్ ధన్సింగ్



**కొడిపల్లి ప్రజా జ్యోతి జనవరి 24**

గ్రామంలో గత నాలుగు దశాబ్దాలుగా భయాందోళనలకు కారణ మవుతున్న ప్రమాదకర కరెంట్ వైర్ల సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. గతంలో కొన్ని కుటుంబాల పూరి గుడిసెలు కాలిపోవడం వంటి అగ్నిప్రమాదాలు జరగడంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఎన్నికల సమయం లో పలువురు నాయకులు హామీలు ఇచ్చినప్పటికీ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టలేకపోయారు. అయితే ఎలాంటి హామీలు ఇవ్వకుండా, ప్రజల భద్రతే లక్ష్యంగా గ్రామ పంచాయతీ ముందడుగు వేయడం విశేషంగా మారింది. "గ్రామ ప్రజలే దేవుళ్లు, గ్రామమే దేవాలయం"అనే భావనతో గ్రామ పంచాయతీ పెద్దలు, నాయకులు, వార్డు సభ్యుల సహకారంతో ప్రమాదకర కరెంట్ వైర్లను తొలగించినట్లు సర్పంచ్ మూడ్ ధన్ సింగ్ నాయక్ తెలిపారు. న్యాయమైన రాజకీయాలతో అసాధ్యాన్ని సుసాధ్యం చేయవచ్చని ఈ చర్య ద్వారా నిరూపితమైందని ఆయన అన్నారు. భవిష్యత్‌లో గ్రామాభివృద్ధి దిశగా మరిన్ని మంచి పనులు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తేజావత్ పుల్సింగ్, యువ నాయకుడు శంకర్ నాయక్ తెలిపారు.

## ఆంజనేయస్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు అన్నదానం



కౌడిపల్లి ప్రజా జ్యోతి జనవరి22
మండల పరిధిలోని వెల్మకన్న , కంచనపల్లి ,కొట్టాల గ్రామాలలో శనివారం పురస్కరించుకొని ఆయా గ్రామాలలో ఆంజనేయ స్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వెల్మకన్న ఆలయం వద్ద ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, కుటుంబ సభ్యులు, ఎన్నారై లండన్ కొట్టాల గ్రామ హనుమాన్ ఆలయం వద్ద గొల్ల కాంతు కుటుంబ సభ్యులు కాంచనపల్లి ఆలయం వద్ద పట్లోరి మాధవి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివ స్వాముల పడిపూజ.



అల్లాదుర్గం జనవరి 24 (ప్రజాజ్యోతి)
అల్లాదుర్గం.. అల్లాదుర్గంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కొన్యాల బేతయ్య శివ స్వామి, వాణి దంపతులు పడిపూజ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. దీనికి వివిధ గ్రామాల నుండి శివ స్వాములు భారీ సంఖ్యలో తరలివచ్చారు. గురు స్వామి సదానందం స్వామి ఆధ్వర్యంలో పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. సందర్భంగా గణపతి పూజ, రుద్రాభిషేకం, సహస్ర నామావళి, శివ స్తోత్రం, పుష్పార్చన, హారతి, భజన కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. శివనామస్మరణతో వెంకటేశ్వర ఆలయ ప్రాంగణం మార్మోగింది. స్వాములకు,భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అల్లాదుర్గం అసెంబ్లీ సాధన కమిటీ అధ్యక్షులు బ్రహ్మం, ప్రవీణ్, శివ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాజ్యోతి పత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అధికారులు



టేక్మాల్ (ప్రజాజ్యోతి) జనవరి 24:
ప్రజాజ్యోతి పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మార్వో తులసి రామ్ ,ఎంపీడీవో రియాజుద్దీన్ వేరువేరుగా విలేకరుల తో కలిసి ఆవిష్కరించారు. ప్రజాజ్యోతి పత్రిక ప్రజల సమస్యలను ప్రజా ప్రతినిధుల దృష్టికి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లే దిశగా పనిచేస్తుంది. ప్రతి అక్షరం ప్రజల క్షేమం కోసం పనిచేస్తుంది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సాయి శ్రీకాంత్ , మధుసూదనాచారి సీనియర్ జర్నలిస్టులు ధనుంజయ, కంకర బీరప్ప ,తంపులూరి నర్సింలు, బిక్షపతి,నరేందర్, కుమార్ ,ప్రజాజ్యోతి పత్రిక విలేకరి కొటంగారి శంకరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ కంకర బీరప్ప, డా" సాయిలు, కంకర భూషణం, దప్పు పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్‌లో బంగారు పతకం సాధించిన శివ్వంపేట విద్యార్థిని దొడ్ల లహరి

శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 24:
మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన దొడ్ల సంతోష్, సంతోష దంపతుల కుమార్తె దొడ్ల లహరికి అరుదైన గౌరవం దక్కింది. నర్సాపూర్ నియోజకవర్గ పరిధి లోని శ్రీవాత్సల్య గురుకుల విద్యాలయం లో గత నెల నిర్వహించిన ఇంటర్నేషనల్ మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో దొడ్ల లహరి అత్యుత్తమ ప్రతిభను కనబరిచి గోల్డ్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా గోల్డ్ మెడల్ సాధించిన దొడ్ల లహరిని పాఠశాల ప్రిన్సిపాల్‌తో పాటు పలువురు ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భం గా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, తమ




పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని తెలిపారు. విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు నిరం తరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. శివం



పేటకు చెందిన దొడ్ల లహరి మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్‌లో గోల్డ్ మెడల్ సాధించడం పట్ల గ్రామస్తులు, విద్యావేత్తలు, పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ శు భాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో పాటు పాఠశాల అభివృద్ధే లక్ష్యం

– చిన్న గొట్టిముక్కుల ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు సి. ఇందుమతి

శివంపేట ప్రజాజ్యోతి జనవరి 24:
మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని చిన్న గొట్టిముక్కుల ఉన్నత పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు రావడం అదృష్టంగా భావిస్తున్నామని ఆ పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు సి.ఇందుమతి తెలిపారు. ఈ సందర్భంగా చట్టం ప్రతినిధితో మాట్లాడుతూ, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తుల సహకారం వల్లే పాఠశాల అభివృద్ధి సాధ్యమైందన్నారు. తాను 2018 జూలైలో చిన్న గొట్టిముక్కుల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా చేరినట్లు ఆమె గుర్తు చేశారు. అప్పటి నుంచి విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా తీసుకొని బోధనతో పాటు పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యాబోధనతో పాటు క్రీడలలో కూడా విద్యార్థులు మంచి ప్రతిభ కనబరుస్తున్నారని ఆమె పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారి, ప్రజా ప్రతినిధులు అందిస్తున్న సహాయ సహకారాల వల్లే ఈ గుర్తింపు సాధ్యమైందన్నారు. జిల్లాలోనే తొలిసారిగా చిన్న గొట్టిముక్కుల ఉన్నత పాఠశాలలో బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించడం



గర్వకారణమని చెప్పారు. ఇదే గ్రామానికి చెందిన మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ ముఖ్య కార్యదర్శి సింగయ్యపల్లి నర్సింగరావు సహకారం వల్ల పాఠశాల మరింత అభివృద్ధి చెందిందని న్నారు. ప్రస్తుతం పాఠశాలలో 8 ప్లస్ వన్ ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారని, అయితే వ్యాయామ ఉపాధ్యాయుడు తప్పనిసరిగా అవసరమని ఆమె తెలిపారు. అలాగే అసంపూర్తిగా ఉన్న కాంపౌండ్ వాల్‌ను పూర్తి చేస్తే విద్యార్థులకు మరింత భద్రత, సౌకర్యం కలుగుతుందని ఆమె కోరారు.

# అంబేద్కర్ చౌరస్తా సుందరికరణలో వివక్ష తగదు మున్సిపల్ కమిషనర్‌కు బహుజన నాయకుల వినతి

నారాయణఖేడ్ జనవరి 24 (ప్రజా జ్యోతి)
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని చౌరస్తాల సుందరి కరణ కోసం అర్బన్ డెవలప్మెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కింద రూ.1 కోటి 35 లక్షల సి డి యం ఎ నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఈ నిధులతో రాజీవ్ చౌరస్తా, గాంధీ చౌరస్తా, సేవాలాల్ చౌరస్తా, బసవేశ్వర చౌరస్తాలు సుందరికరణ చేస్తామని నాయకులు ప్రకటిస్తు న్నారని, చాలా సంతోషం అని, రాజ్యాంగ నిర్మాత,ఎస్సి,ఎస్టీ, బీసీ, మైనారిటీ, సబ్బండ వర్గాల ఆశ జ్యోతి, ఆరాధ్య దైవమైన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పేరుతో ఉన్న అంబేద్కర్ చౌరస్తా సుందరి కరణను పూర్తిగా విస్మరించడం తీవ్ర అభ్యంతరకరమని బహుజన నాయకులు బి ఎస్ పి పేర్కొంది. ఇది కేవలం అంబేద్కర్ పైనే కాకుండా యావత్ దళిత, బీసీ, మైనారిటీ, సబ్బండ వర్గాల సమాజం పై జరిగిన అవమానంగా భావిస్తోందన్నారు. ఈ విషయమై నారాయణ ఖేడ్ బి ఎస్ పి ఇంచార్జి అనుముల తుకారం



అంబేద్కర్ భవనం ఇన్చార్జ్ భీమ సేన సిద్ధు బి ఆర్ ఎస్ 8 వార్డ్ అధ్యక్షులు తుకారం భీమ్రావు రాములు మున్సిపల్ కమిషనర్ కి వినపత్రం అందజేశారు. వినపత్రంలో అంబేద్కర్ చౌరస్తాను కూడా ఇతర చౌరస్తాలమాదిరిగా సమానంగా సుందరికరణ చేయాలని, వివక్షతకు తావు లేకుండా నిధులను వినియోగించాలని డిమాండ్ చేశారు.

# పశువులలో ఉచిత ఫెర్టిలిటీ క్యాంప్ పశు వైద్య శిబిరం

**కౌడిపల్లి ప్రజా జ్యోతి జనవరి**



కంచనపల్లి గ్రామంలో కౌడిపల్లి మండలంలో పశుసంవర్ధక శాఖ, డి. ల్. డి. ఏ భాగస్వామ్యంలో ఉచిత ఫెర్టిలిటీ క్యాంప్ , పశు వైద్య శిబిరమును గ్రామ సర్పంచ్ సత్యం గౌడ్, జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ యస్. వెంకటయ్య శనివారం ప్రారంభిచారు. ఈ శిబిరంలో గర్భకోశ వ్యాధులతో బాధపడుతున్న పశువులకు, అలాగే చూలు తనిఖీలు, లేగ దూడలలో, దుద్దేలలో నట్టల నివారణ, సాధారణ సమస్యలతో ఇబ్బంది పడుతున్న పశువులకు వైద్యం అందించడం జరిగింది. అలాగే జిల్లా పశు వైద్యాధికారి వెంకటయ్య మాట్లాడుతూ ఎదలో ఉన్న పశువులలో కృత్రిమ గర్భధారణ చేయడం వలన మేలు జాతి ఆడ పశువులను పుట్టించడం ద్వారా రైతు ఆర్థికంగా బలపడతాడని, చలికాలంలో పశువుల యాజమాన్యం గురించి రైతులకు క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం మెదక్ జిల్లా మొత్తం దసలవారీగా జరుగుతుందని, ప్రతి ఒక్క పాడి రైతు ఈ పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మండల పశువైద్యాధి కారిణి డాక్టర్ ఫర్హీన్ ఫాతిమా, ఎన్ స్వప్న, ఏ ప్రియాంక. పశు వైద్య సిబ్బంది కిషన్ బాబు, వీరారెడ్డి, రామకృష్ణ, సత్య నారాయణ, కవిత, రఘుపతి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## పండరీపూర్ పాదయాత్రతో ఆధ్యాత్మిక చైతన్యం సన్మార్గానికి మార్గం చూపే దారి

**- విఠలేశ్వర భక్తుడు బేతయ్య**

**కల్హేర్. 24. జనవరి ప్రజాజ్యోతి**



సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ మండలంలోని అంతర్గాం గ్రామంలో భక్తి భావానకు నిలయమైన క్షేత్రం శ్రీ గజేంద్ర భారతి కరణ్ మహారాజ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా 100 నాలుగవ పాదయాత్ర నిర్వహించటం జరుగుతుందని ఇలాంటి పండరీపూర్ పాదయాత్ర లో నడవడం జన్మజన్మలకు శు క్రుతం అని భక్తులు తన్మయంతో విట్టల్లా విట్టల పాండురంగ విట్టల నామంతో మారుమ్మోతుంది రోడ్డు మార్గంగా పాదయాత్ర ద్వారా వెళుతున్నారు. పండరీపూర్ పాదయాత్ర ప్రజ ఆధ్యాత్మికతను నింపుతూ సన్మార్గంలో నడిపిస్తోందని సేవకుడు బేతయ్య తెలిపారు. కిష్టాపూర్ గ్రామానికి చెందిన భక్తులు కరణ్ మహారాజ్ ఆధ్వర్యంలో ఖేడ్ నుంచి ఈ నెల 14న యాత్ర ప్రారంభించారు. ఇప్పటివరకు 11 రోజుల్లో 280 కిలోమీటర్లు నడిచి శనివారం రాత్రికి మహారాష్ట్ర లోని రాన్ మస్లా గ్రామానికి దండియాత్ర చేరుకున్నది. సోమవారం వరకు పండరీపూర్. క్షేత్రానికి భక్తులతో కలిసి విట్టలేశ్వరుని మందిరానికి చేరుకుంటామని భక్తులు వెల్లడించారు.

# గృహజ్యోతి పథకంతో ప్రతీ కుటుంబానికి లబ్ది

**- అందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్**

**అందోలు, జనవరి24, (ప్రజాజ్యోతి):**




గృహజ్యోతి పథకం ద్వారా ప్రతీ కుటుంబం లబ్ధి పొందుతుందని అందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. అందోలు మండలం కన్సాన్ పల్లి గ్రామంలో గృహజ్యోతి పథకం ద్వారా లబ్ధి పొందుతున్న కుటుంబాలకు పథకానికి సంబంధించిన హామీ పత్రాలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ.. ప్రతీ కుటుంబానికి ప్రతినెలా గృహ జ్యోతి పథకం ద్వారా జీరో బిల్లు రూపంలో ప్రభుత్వ సహకారం అందుతుందని అన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా పేద, మధ్య తరగతి ప్రజలు సంతోషంగా ఉన్నారని గుర్తు చేశారు. పెద్దింటి బువ్వ పేదోడి కంచంలో చూడాలన్న కలను సహకారం చేస్తూ దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. ఎలాంటి మధ్య వర్తిత్తులు లేకుండా నిరుపేదలకు ఇండ్ల నిర్మాణం కోసం 5లక్షల ఆర్థిక సాయం అందిస్తుంది అన్నారు. గృహజ్యోతి, గృహలక్ష్మి వంటి పథకాలతో పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందన్నారు.

**నాకు ప్రతి నెలా రూ.800 నుండి 1000 ఆదా అవుతుంది: లబ్ధిదారు మంగలి చెన్నయ్య**

గృహ జ్యోతి పథకం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత కరెంటు మేము వాడుకుంటున్నాం. ప్రతి నెలా మా కుటుంబానికి సుమారు 130 నుండి 180 యూనిట్ల వరకు కరెంటు వాడుకుంటున్నాం. అందుకుగాను మాకు ప్రభుత్వం వారు అందిస్తున్న గృహ జ్యోతి పథకం ద్వారా బిల్లు జీరో గా వస్తుంది. నేను బయట కూలి పని చేస్తాను. నా ఇల్లాలు ఇంట్లో కరెంటుతో నడిచే కుట్టు మిషన్ నడుపుతుంది. అందుచేత గత ప్రభుత్వంలో ప్రతినెలా కనీసం మేము 800 నుండి 1000.రూ కరెంట్ బిల్లు కట్టాల్సి వచ్చేది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ప్రతినెలా సుమారు వెయ్యి రూపాయలు మా కుటుంబానికి ఆదా అవుతున్నాయి. మా లాంటి పేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న సాయంతో ఎంతో సంతోషంగా ఉన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటాం అంటూ లబ్ధిదారు మంగలి చెన్నయ్య తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. లబ్ధిదారులకు జీరో బిల్లుల హామీ పత్రాల పంపిణీ కార్యక్రమంలో అందోలు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్, ఉప సర్పంచ్ పెంటయ్య, వార్డు మెంబర్లు మోహన్, కవిత ప్రభు, యూత్ కాంగ్రెస్ నాయకులు బాల్ రాజ్, పార్టీ సీనియర్ నాయకులు చాకలి భూమయ్య, లబ్ధిదారులు మంగలి చెన్నయ్య లతో పాటు విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన కోరంపల్లి నూతన కార్యవర్గం



**టేక్మాల్ (ప్రజాజ్యోతి) జనవరి 24 :**

కోరంపల్లి నూతన కార్యవర్గం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనసింహను శనివారం సంగారెడ్డి తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అదేవిధంగా మంత్రి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామ అభివృద్ధి కి సహకరించి అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని నూతన కార్యవర్గానికి సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ ప్రసన్న వినీత్ కుమార్, ఉప సర్పంచ్ నాగరాజు, వార్డు మెంబర్లు కృష్ణ ,కేశయ్య ,పద్మ వెంకటమ్మ,సత్యమ్మ, జిల్లా ఆర్టిఏ నెంబర్ మల్లారెడ్డి, గ్రామ సీనియర్ నాయకులు విట్టల్,కృష్ణమూర్తి, పరమేశ్వర్, దుర్గేష్, భూషణం,సాయిలు యాదయ్య,కొమురయ్య గ్రామ పెద్దలు

## బండి సంజయ్, ధర్మపురి అరవింద్‌లకు కేటీఆర్ లీగల్ నోటీసులు

**- వెంటనే తనకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్**



కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, ఎంపీ ధర్మపురి అరవింద్ వెంటనే తనకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆల్ లీగల్ నోటీసులు పంపించారు. బీజేపీ నేతలకు వేర్వేరుగా లీగల్ నోటీసులు జారీ చేశారు. తనపై, తన కుటుంబంపై నిరాధారమైన, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేశారని కేటీఆర్ పేర్కొన్నారు. తన రాజకీయ ప్రతిష్ఠను దెబ్బతీసేలా, ప్రజల్లో తనపై ఉన్న నమ్మకాన్ని సడలించేలా ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. ఇరువురు నేతలు కూడా బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి తనపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని కేటీఆర్ అన్నారు. తనకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిరాధార ఆరోపణలు చేశారని, ఉద్దేశపూర్వకంగానే వారు తనను లక్ష్యంగా చేసుకుని మాట్లాడారని కేటీఆర్ తెలిపారు. రాజకీయాల కోసం వారు దిగజారి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బండి సంజయ్, అరవింద్‌లకు తన న్యాయవాదులతో నోటీసులను పంపించారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా కేటీఆర్ కుటుంబం వేల కోట్ల రూపాయలు ఆర్జించిందని, సెలబ్రిటీల ఫోన్లను ట్యాప్ చేశారని బండి సంజయ్ నిన్న ఆరోపించారు. అయితే ఈ వ్యాఖ్యలను కేటీఆర్ కొట్టిపారేశారు. ఇప్పటికే బండి సంజయ్‌పై సిటీ సివిల్ కోర్టులో పరువు నష్టం దావా నడుస్తోందని, అయినప్పటికీ ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేయడమేమిటని ప్రశ్నించారు. ధర్మపురి అరవింద్ తనపై వ్యక్తిగత దూషణలకు పాల్పడ్డారని ఆయనకు పంపిన నోటీసుల్లో పేర్కొన్నారు. డ్రగ్స్ సేవిస్తున్నారని, సరఫరా చేస్తున్నారని చెప్పడాన్ని ఆయన తీవ్రం గా ఖండించారు.